సాక్షి

డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ

బుధవారం । 5 । ఏప్రిల్ । 2023



ఘనంగా పండిత సదస్యం


కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆలయంలో మంగళవారం పండిత సదస్యం ఘనంగా నిర్వహించారు. 8లో




ఉత్తమ ప్రదర్శనగా కొత్త పరిమళం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో గొల్లపల్లి చెల్లయ్య నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. 8లో

డెల్టాలకు నీరు విడుదల



ధవళేశ్వరం: గోదావరి డెల్టా కాలువలకు మంగళవారం 6,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 1850,మధ్య డెల్టాకు 1200,పశ్చిమ డెల్టాకు 3200 క్యూసెక్కులు వదిలారు.



న్యూస్‌రీల్

నిర్మలాకుమారి కుటుంబానికి వైఎస్సార్ సీపీ ఆర్థిక సాయం



నిర్మలాకుమారి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ఆలమూరు: ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళ మాజీ అధ్యక్షురాలు కొల్లి నిర్మలాకుమారి (52) కుటుంబానికి రూ.15 లక్షల సాయం అందజేశారు. కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి చొరవ తీసుకుని ఆమె కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సీఎం జగన్ ఆదేశాల మేరకు పార్టీ రాష్ట్ర శాఖ రూ పది లక్షలు, కొత్తపేట నియోజకవర్గ పార్టీ తరపున ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి రూ.ఐదు లక్షలు కలిపి రూ.15 లక్షల మొత్తాన్ని చెక్కు, నగదు రూపంలో మృతురాలు నిర్మలకుమారి కుమార్తె, కుమారుడికి మంగళవారం గోపాలపురంలో అందజేశారు. అన్ని విధాల ఆదుకోవడంతో పాటు ఆర్థిక పరంగా సాయమందించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి నిర్మలాకుమారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, మాజీ ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, నల్లి రాజు కోలా నానీ, రావూరి శివ పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలను ఖండించిన ఎమ్మెల్యే పొన్నాడ

కాట్రేనికోన: ఐ.పోలవరం మండలం భైరవపాలెంలో గోదావరి పాయలో ఇసుకమేటలు తొలగించేందుకు డ్రెడ్జింగ్ పనులకు జిల్లా కలెక్టరు శుక్లాతో కలసి శంకుస్థాపన చేసి వస్తున్న సమయంలో కారు దగ్గరకు ఒక మహిళ వచ్చి తన ఇంటిపై కరెంటు తీగలు ఉన్నాయని, విద్యుత్ శాఖ అధికారులకు చెప్పి లైన్ మార్పించాలని కోరిందన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి వారం రోజులలో సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పానన్నారు. ఏబీఎస్ టీవీ చానల్‌తో పాటు కొన్ని మీడియా సంస్థలు ఎమ్మెల్యే పొన్నాడను అడ్డుకున్న గ్రామస్తులు, వెనుదిరిగిన ఎమ్మెల్యే అంటూ అసత్య ఆరోపణలుతో చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. కాట్రేనికోన ఆసరా చెక్కు పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మీడియా సంస్థలు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని, లేనిపోని ఆరోపణలు చేసి బురద చల్లడగం తగదన్నారు.

పీహెచ్‌సీల్లో కోవిడ్ పరీక్షలు



అంబాజీపేట పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఏడీఎంఅండ్‌హెచ్‌ఓ సుమలత

అంబాజీపేట: ప్రస్తుతం కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో డివిజన్ పరిధిలోని అన్ని పీహెచ్‌సీల్లో అవసరమైన వారికి కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని కొత్తపేట అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ ఎం.సుమలత చెప్పారు. అంబాజీపేట పీహెచ్‌సీలో వైద్యాధికారి వి.గౌతమి అధ్యక్షతన ఏఎన్‌ఎంలు, ఆశాలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. డీఎంఅండ్‌హెచ్‌వో మాట్లాడుతూ ప్రస్తుతం మన డివిజన్ పరిధిలో కోవిడ్ కేసులు కొత్తగా నమోదు కాలేదన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రతి పీహెచ్‌సీలోనూ రోజు ఐదు ర్యాపిడ్ కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తారన్నారు. అవసరమైన వారు పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. సకాలంలో చిన్నారులకు టీకాలు వేసేలా వారితల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీహెచ్‌ఓ బి.అప్పారావు, పీహెచ్‌ఎన్ రత్నకుమారి, స్టాఫ్ నర్స్ విజయ పాల్గొన్నారు.

రేపటి నుంచి మహాకాళేశ్వరాలయం ప్రథమ వార్షికోత్సవాలు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): స్థానిక ఇన్నీసుపేట కైలాసభూమి సమీపంలో నిర్మించిన మహాకాళేశ్వరాలయం ప్రథమ వార్షికోత్సవాలు గురువారం నుంచి ఈ నెల 10వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్టు ఆలయ వ్యవస్థాపకుడు పట్టపగలు వెంకటరావు తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ చితాభస్మంతో భస్మాభిషేకం చేస్తున్న దేశంలో ఏకైక ఆలయం మహాకాశేశ్వరాలయం అన్నారు.

లోపాలు సరి..
సాగుకు ఊపిరి

- ఆక్వా జోన్‌పై కొత్త గెజిట్
- కోల్పోయిన సర్వీసులకు విద్యుత్ రాయితీ పునరుద్ధరణ
- ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెరిగిన రాయితీ సర్వీసులు



ఆక్వా చెరువుకు విద్యుత్ సరఫరా



ఆక్వా చెరువులో ఏరియేటర్లు

సాక్షి అమలాపురం: ఆక్వా సంక్షోభంలో ఉన్నా రైతులు ధైర్యంగా సాగు చేస్తోంది విద్యుత్ రాయితీ ఉందనే నమ్మకంతోనే. కాని ఈ ఫిష్ సర్వేలో లోపాల కారణంగా సగం సర్వీసులకు రాయితీ విద్యుత్ కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. దీనిపై ఆక్వా రైతులు ఆందోళనకు దిగడంతో ప్రభుత్వం స్పందించి లోపాలను సరిచేయాలని ఆదేశించింది. దీనితో అధికారులు మరోసారి సర్వే చేసి పొరపాటన్లు సరిదిద్దడంతో గతం కన్నా రాయితీ సర్వీసులు రెట్టింపు కానున్నాయి.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారు 40 వేల ఎకరాల్లో వెనామీ సాగు జరుగుతోందని అంచనా. గత టీడీపీ హయాంలో విద్యుత్ రాయితీ యూనిట్‌కు రూ.2.50 ఉండగా, వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత యూనిట్‌కు రూ.1.50 చేసింది. దీనివల్ల రైతులకు నెలకు ఎకరాకు రూ.15 వేల నుంచి రూ.40 వేల వరకు పెట్టుబడిని ఆదా చేసుకున్నారు. అయితే ఇటీవల మత్స్యశాఖ చేపట్టిన ఈ ఫిష్ సర్వేలో చోటు చేసుకున్న లోపాల వల్ల పలు సర్వీసులకు విద్యుత్ రాయితీలో కోత పడింది. సర్వేకు 2018 గెజిట్ నోటిఫికేషన్ పరిగణనలోకి తీసుకోవడం వల్ల ఆ తరువాత కొత్తగా సాగు ఆరంభించిన చెరువులకు, ఆక్వాజోన్ పరిధిలో వచ్చిన చెరువులకు విద్యుత్ రాయితీ లేకుండా పోయింది. అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లలేదు సరికదా, కొబ్బరి చెట్లు ఉంటే వాటిని ఉద్యాన పంటగా చూపించారు. భూముల క్రయ విక్రయాల వల్ల సబ్ డివిజన్ చేసిన చెరువుల సర్వే నంబరు మారితే దానిని నాన్ ఆక్వా జోన్‌గా చూపించారు. ఇలా రైతులు సగానికి పైగా సర్వీసులకు రాయితీని కోల్పోయారు. దీనివల్ల తమపై విద్యుత్ భారం పడుతోందని ఆక్వా రైతులు ఆందోళనకు దిగారు. దీనికి స్పందించిన ప్రభుత్వం లోపాలు సదిదిద్దాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. తొలుత గ్రామసభలు, తరువాత మండల లెవెల్ కమిటీ (ఎంఎల్‌సీ) సిఫారసు మేరకు డిస్ట్రిక్ట్ లెవెల్ కమిటీ (డీఎల్‌సీ)ల ద్వారా ఆక్వాజోన్‌ను గెజిట్ చేసి హై లెవెల్ కమిటీ (హెచ్‌ఎల్‌సీ)కి పంపించారు. వారు ఇందుకు అంగీకరించి కొత్తగా విద్యుత్ రాయితీ ఇచ్చే సర్వీసుల జాబితాను ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్‌కు పంపుతూ ఫిషరీష్ కమిషనర్ కె.కన్నబాబు గత నెల 31న లేఖలు రాశారు.

రెట్టింపు సర్వీసులకు రాయితీ విద్యుత్

ఉమ్మడి జిల్లాలో గతంలో రాయితీ పొందిన సర్వీసులు కేవలం 3,440 సర్వీసులు కాగా, రాయితీ పొందని సర్వీసులు 5,141 కాగా, మొత్తం 8,581 సర్వీసులుగా గుర్తించారు. పొరపాట్లు సరిదిద్దిన తరువాత రాయితీ పొందే సర్వీసుల సంఖ్య 7,049కి పెరగగా, రాయితీ పొందని సర్వీసులు 1,729కు తగ్గాయి. మొత్తం మీద విద్యుత్ సర్వీసులు 8,775గా గుర్తించారు. ఈ- ఫిష్ సర్వే లోపాలను సరిదిద్దిన తరువాత తూర్పు గోదావరి జిల్లాలో 125, కాకినాడ జిల్లాలో 1,037, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 2,447 సర్వీసులకు అదనంగా రాయితీలు అందనున్నాయి. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా	గతంలో రాయితీకి అర్హత ఉన్న కనెక్షన్లు	లేని కనెక్షన్లు	మొత్తం కనెక్షన్లు	తాజాగా రాయితీకి అర్హత ఉన్న కనెక్షన్లు	తాజాగా రాయితీకి అర్హత లేని కనెక్షన్లు	మొత్తం కనెక్షన్లు	అదనంగా రాయితీ పొందనున్న కనెక్షన్లు
తూర్పు గోదావరి	47	178	225	172	87	259	125
కాకినాడ	1,232	1,364	2,596	2,269	366	2,635	1,037
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ	2,161	3,599	5,760	4608	1,276	5,884	2,447
మొత్తం	3,440	5141	8,581	7,049	1,729	8,775	3,609

గతం కన్నా అధిక సర్వీసులకు రాయితీ



ఈ-ఫిష్ సర్వే సమయంలో విద్యుత్ రాయితీ కోల్పోయిన సర్వీసుల కన్నా... రీ సర్వే చేసిన తరువాత రాయితీ పొందే సర్వీసులు పెరిగాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 98 శాతం మాకు మేలు జరిగింది. కొంతవరకు రాంగ్ మ్యాపింగ్ జరిగింది. దీనిని కూడా సరి దిద్దుతామని మత్స్యశాఖ అధికారులు చెప్పారు. ప్రభుత్వానికి ఆక్వా రైతుల తరపున ధన్యవాదాలు.

– త్సవటపల్లి నాగభూషణం, కోనసీమ ఆక్వారైతు పరిరక్షణ సమితి గౌరవాధ్యక్షుడు, చెయ్యేరు. కాట్రేనికోన మండలం.

కొత్త జిల్లా ఏడాది వేడుకలు



కేక్‌కట్ చేసి సిబ్బందికి అందిస్తున్న కలెక్టర్ శుక్లా

సాక్షి అమలాపురం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జిల్లా ఏర్పడి మంగళవారం నాటికి ఏడాది పూర్తయిన సందర్భంగా కలెక్టరేట్‌లో వేడుకలు జరిగాయి. కలెక్టర్ హిమాన్షు శుక్లా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి పంచారు. కలెక్టర్ శుక్లా మాట్లాడుతూ జిల్లా ఏర్పడిన కొత్తలో చాలా సమస్యలు ఉండేవని, వాటిని దశల వారీగా పరిష్కరించి జిల్లా పరిపాలనపై పట్టు సాధించామన్నారు. జిల్లాలో ఉన్న వనరులు వాటి ద్వారా సంపద సృష్టించడంపై దృష్టి సారించామన్నారు. జిల్లా ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. డీఆర్వో సీహెచ్.సత్తిబాబు, ఏవో కాశీ విశ్వేశ్వరరావుతోపాటు పలువురు పాల్గొన్నారు.


ఆహార సంబంధిత పరిశ్రమలకు రాయితీలు

సాక్షి అమలాపురం: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, పీఎం ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్ పథకాల ద్వారా జిల్లా ఆహార సంబంధిత పరిశ్రమలకు రాయితీలతో కూడిన రుణాలు అందిస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. వీటిని ఏర్పాటు చేయడం ద్వారా యువత, మహిళలు జీవనోపాధి పొందాలన్నారు. జిల్లాస్థాయి ఉద్యాన కమిటీ సమావేశం మంగళవారం ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అంశంపై జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఆహార సంబంధమైన పరిశ్రమలకు 35 శాతం రాయితీ అందుతుందని, దీనిలో భాగంగా పిసాంధ్ర పథకం ద్వారా షెడ్యూల్ కులాల మహిళల కేటగిరీకి 60 శాతం రాయితీ అందిస్తామన్నారు. వెరసి మొత్తం 90 శాతం రాయితీ వస్తోందన్నారు. జిల్లాకు పిసాంధ్ర కింద 216 ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ కింద 51 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఉద్యానశాఖ జిల్లా అధికారి మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, డీఆర్‌డీఏ పీడీ శివశంకర్ ప్రసాద్, ఎల్‌డీఎం లక్ష్మీనారాయణ, మెప్మా పీడీ ప్రియంవద పాల్గొన్నారు.

మెట్లదారి భక్తులకు శీఘ్రదర్శనం



ఎండకు తాళలేక ఇబ్బంది పడుతున్న భక్తులు



ప్రతిపాదిత దారి నమూనా

- అన్నవరం ధర్మకర్తల మండలి ఆమోదం
- మే 1 నుంచి అమలుకు సన్నాహాలు
- ఇప్పటికీ తేలని మెట్లదారి షెల్టర్ నిర్మాణం

అన్నవరం: రత్నగిరి సత్యదేవుని సన్నిధికి మెట్లదారిన వచ్చే భక్తులకు ఉచితంగా శీఘ్రదర్శనం కల్పించనున్నారు. ఇందుకు చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. గతనెల 27 డయల్ యువర్ ఈఓ కార్యక్రమంలో ఒక భక్తుడు మెట్లదారి భక్తులకు ఉచిత శీఘ్ర దర్శనం కల్పించేలా కూపన్లు ఇవ్వాలని కోరాడు. దీనిపై ఈఓ సానుకూలంగా స్పందించారు. అదే రోజు సాయంత్రం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఈ మేరకు ఆయన ప్రతిపాదించారు. ధర్మకర్తల మండలి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. మే 1న జరగనున్న దివ్యకల్యాణ మహోత్సవం నాటికి శీఘ్రదర్శనానికి అనుమతించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

మెట్లదారిలో షెడ్డు నిర్మాణానికి గ్రహణం

మెట్లదారిలో నీడ లేదు. ఈమార్గాన షెల్టర్ నిర్మించేందుకు మూడేళ్ల క్రితమే టెండర్లు పిలిచి ఓకే చేసినా పనులు ప్రారంభం కాలేదు. భక్తులు ఎండకు ఎండి వానకు తడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఈఓ వీ త్రినాథరావు హయంగాలో షెడ్డుకు బదులు అలిపిరి-తిరుమల వెళ్లే మెట్లదారి తరహాలో తా షెడ్డు నిర్మించాలని ప్రతిపాదించారు. షెడ్డులో మంచినీటి సదుపాయం, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. టెండర్ కూడా పిలిచారు. 2019లో రూ.32 లక్షలతో టెండర్ పిలవగా 26 శాతం తక్కువకు టెండర్ ఖరారైంది. దీనికి దేవదాయశాఖ కమిషనర్ 2020 ఏప్రిల్‌లో అనుమతి మంజూరు చేశారు. కోవిడ్-19 నిబంధనల కారణంగా దేవస్థానానికి భక్తులను అనుమతించలేదు. ఆ సమయంలో సంబంధిత కాంట్రాక్టర్ పని చేయడానికి ముందుకు వచ్చినా కోవిడ్ నిబంధనలు అడ్డంకిగా నిలిచాయి. మళ్లీ ఈ ఏడాది కూడా ఎండాకాలం వచ్చేసింది. షెల్టరు నిర్మాణం పనులపై స్పష్టత లేదు.

షెల్టర్ విషయం పరిశీలిస్తాం



మెట్ల దారిలో వచ్చే భక్తులను శీఘ్ర దర్శనానికి అనుమతించే విషయమై ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. త్వరలోనే అనుమతిస్తాం. ఇక మెట్ల దారిపై షెల్టర్ విషయమై పరిశీలిస్తాం. ఈ షెల్టరుకు అలిపిరి మెట్లదారి తరహాలో నిర్మించే విషయాన్ని పరిశీలిస్తాం. మెట్లదారిన ఇరువైపులా నీడనిచ్చే మొక్కలు పెంచుతాం.

ఈఓ. చంద్రశేఖర్ అజాద్

మహిళా సాధికారతే ధ్యేయం

- మంత్రి విశ్వరూప్
- ఆసరా లబ్ధిదారులకు మూడో విడత చెక్కు అందజేత



ఆసరా చెక్కును అందజేస్తున్న మంత్రి విశ్వరూప్

ఉప్పలగుప్తం: మహిళల సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. మండలంలోని గొల్లవిల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆసరా మూడో విడత చెక్కు అందజేత కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ 2019 ఏప్రిల్ 11 తేదీన డ్వాక్రా మహిళలకు రాష్ట్రంలో రూ.27వేల కోట్ల అప్పు ఉండగా, ఒక్క అమలాపురం నియోజకవర్గంలో రూ.235.95 కోట్లు, ఉప్పలగుప్తం మండలంలో రూ.37 కోట్లు అప్పు ఉందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం మూడు విడతల్లో మండలంలో ఉన్న అక్కచెల్లెమ్మలకు దాదాపుగా రూ.27.6 కోట్లు చెల్లించారని, మిగతా రూ.9.4 కోట్లు రుణ మాఫీ 4వ విడతలో పూర్తిస్థాయిలో చెల్లిస్తారని అన్నారు. డ్వాక్రా రుణమాఫీ చేస్తానని 2014 ఎన్నికల ముందు టీడీపీ హామీ ఇచ్చి మాట తప్పటంతో రాష్ట్ర ప్రజలంతా ఆ పార్టీకి బుద్ధి చెప్పారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు జగనన్న ప్రభుత్వం చేయూత రూపంలో రూ.18,750 చొప్పున అందిస్తోందని, గత టీడీపీ ప్రభుత్వంలో చేయూత పథకం ఉందా.. అని మహిళలను ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం రాష్ట్రంలో 34 లక్షల పింఛన్లు మాత్రమే ఉండేవని, ఈ ప్రభుత్వంలో 64 లక్షల మందికి పింఛన్ అందిస్తున్న ఘనత జగనన్నదే అన్నారు. ఆసరా మూడో విడతలో భాగంగా మండలంలోని 1,244 డ్వాక్రా సంఘాలకు రూ.9.20 కోట్ల చెక్కును అందజేశారు. ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, మంత్రి తనయుడు పినిపే శ్రీకాంత్, వైస్ ఎంపీపీ సాదే శ్రీనివాసరావు, వైఎస్సార్ హార్టి కల్చర్ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఆర్‌బీకే చైర్మన్ మానే శ్రీను, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయిన శ్రీను, డీఆర్‌డీఏ అధికారులు వి.శివ శంకర్ ప్రసాద్, అన్నపూర్ణ, ఎంపీడీవో కె.ఎస్‌గారేకుమారి, తహసీల్దార్ వెంకటేశ్వరి, ఏపీఎం వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

జగనన్న ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించే బాధ్యత సచివాలయ కన్వీనర్లు, గృహసారథులదేనని మంత్రి విశ్వరూప్ అన్నారు. ఉప్పలగుప్తం మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు ప్రతీ గ్రామంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ పనితీరును, అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి వలంటీర్ పరిధిలో రోజుకు 5 నుంచి 10 ఇళ్లను సందర్శించాలన్నారు. సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, జెడ్పీటీసీ సభ్యుడు గెడ్డం సంపదరావు, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు కొంకి ఏడుకొండలు, వంగా గిరిజా కుమారి పాల్గొన్నారు.

పాలనా వికేంద్రీకరణతో మేలు

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- భైరవపాలెంలో డ్రెడ్జింగ్ పనులకు శ్రీకారం



గుత్తినదీవిలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ఐ.పోలవరం: రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణ వల్ల సమస్యలు త్వరితగతిన పరిష్కరించగలుగుతున్నామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మంగళవారం ఐ.పోలవరం మండలం భైరవపాలెంలో ఓఎన్‌జీసీ నిధులు రూ.16 కోట్లతో ఇసుక మేట్ల తొలగింపు పనులకు ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్‌తో కలసి కలెక్టర్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వచ్చి మెదటి సంవత్సరం పూర్తి అయిన రోజున ఈ పనులు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్ మాట్లాడుతూ భైరవపాలెం మొగ మూసుకుపోవడం వలన మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయి, తీవ్రంగా నష్టపోయారన్నారు. కలెక్టర్, ఓఎన్‌జీసీ అధికారుల చొరవతో ఇసుక మేట్ల తొలగింపు పనులు చేపట్టడం ఆనందంగా ఉందని చెప్పారు. దీని వలన పది గ్రామాల మత్స్యకారులకు మేలు జరుగనుందన్నారు. మూడు కిలోమీటర్లు మేర 250 మీటర్ల వెడల్పుతో ఈ పనులు జరుగుతాయన్నారు. మత్స్యకారులు కలెక్టర్, ఎమ్మెల్యే, పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావుకు కృతజ్ఞతలు తెలిపారు. జెడ్పీటీసీ సభ్యుడు ముదునూరి సతీష్‌రాజు, ఎంపీపీ మోర్త రాణి మిరియం జ్యోతి, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, పెమ్మాడి బాబూరావు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన

వైఎస్సార్ జగనన్న కాలనీలకు, లంక గ్రామాల ప్రజలకు, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనే సంకల్పంతో లో ఓల్టేజ్ సమస్య పరిష్కారానికి మండల పరిధిలోని గుత్తినదీవిలో సుమారు రూ.2.90 కోట్లతో నిర్మించే 11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పనులకు మంగళవారం కలెక్టర్ శుక్లా, ఎమ్మెల్యే పొన్నాడ భూమి పూజ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వెదిరేశ్వరం, అంకంపాలెంలో కూడా విద్యుత సబ్ స్టేషన్లు నిర్మితమవ్వుతున్నాయని తెలిపారు. ట్రాన్స్‌కో ఎస్‌ఈ టీవీఎల్ మూర్తి, ఈఈ ఎం.రవికుమార్ పాల్గొన్నారు.

సెక్టోరియల్ అధికారులు
సమర్థంగా పనిచేయాలి



డాక్టరేట్ పొందిన రవికుమార్‌ను సత్కరిస్తున్న కమలకుమారి, తదితరులు

ముమ్మిడివరం: సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు సమర్థవంతమైన పనితీరు కనబర్చి జిల్లాను విద్యాపరంగా మొదటి స్థానంలో ఉంచాలని సమగ్ర శిక్ష ఏపీసీ, డీఈఓ ఎం.కమలకుమారి సూచించారు. సమగ్ర శిక్ష నూతన కార్యాలయాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫైనాన్స్ అండ్ అకౌంటెంట్ అధికారి జి.ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యావ్యవస్థలో సమగ్ర శిక్ష కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బొజ్జా రమణశ్రీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ పెంచడం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చునన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాను ముందు వరసలో ఉంచాల్సిన బాధ్యత సెక్టోరియల్ అధికారులపై ఉందన్నారు. ఈ సమావేశంలో డీసీఈబీ సెక్రటరీ బి.హనుమంతరావు, సీఎంఓ బీవీవీ సుబ్రహ్మణ్యం, ఏపీఓ డాక్టర్ ఎంకే బీమారావు, ఏఎంఓ పి.రాంబాబు, ఐఈ కోఆర్డినేటర్ ఎంవీవీ సత్యనారాయణ మాట్లాడారు. వేదిక్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన సమగ్ర శిక్ష కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎం.రవికుమార్‌ను అధికారులు సత్కరించారు.

క్లుప్తంగా

గజ్జరంలో వాలీబాల్ టోర్నీ ప్రారంభం

తాళ్లపూడి: మండలంలోని గజ్జరం గ్రామంలో జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ మంగళవారం ప్రారంభమైంది. బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతులను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో 30 జట్లు పాల్గొంటున్నాయని గజ్జరం సర్పంచ్ గండి రాంబాబు, యూత్ సభ్యులు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలు కూడా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు వల్లభని శ్రీహరి, సిర్రా గంగారావు, డెంటల్ డాక్టర్ సాగర్, యూత్ సభ్యులు మల్లిపూడి కిషోర్, మర్లపూడి అచ్చిబాబు, మల్లిపూడి బాబ్జీ పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రశాంతం

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): ఏపీఎస్సీ కమిషన్ ఆధ్వర్యంలో జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ అసిస్టెంట్ ఉద్యోగాలకు సంబంధించిన గ్రూప్ – 4 ప్రధాన రాత పరీక్షలు మంగళవారం రాజమహేంద్రవరంలోని రాజీవ్‌గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో జరిగాయి. రెండు పూటలా నిర్వహించిన పరీక్షలకు 487 మంది వంతున హాజరయ్యారని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు తెలిపారు.

క్రీడాశిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రకాశం నగర్(రాజమహేంద్రవరం): శాప్ ఆధ్వర్యంలో మే ఒకటి నుంచి 31 వరకూ వేసవి క్రీడా శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్టు జిల్లా చీఫ్ కోచ్ డీఎంఎం శేషగిరి ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఈనెల 8వ తేదీలోపు ఈజీడీఎస్ఏరాజమహేంద్రవరంఎట్‌జిమెయిల్.కామ్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ఘనంగా పండిత సదస్యం



స్వామివారికి సదస్యం నిర్వహిస్తున్న వేద పండితులు



ప్రత్యేక అలంకరణలో శ్రీ వేంకటేశ్వరస్వామి

గోవింద నామస్మరణతో మార్మోగిన వాడపల్లి క్షేత్రం

ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆలయంలో మంగళవారం పండిత సదస్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. వేకువ జామునే గ్రామోత్సవం నిర్వహించారు. వేదపండితులు ఖండవల్లి రాజేశ్వర వరప్రసాద్ అచార్యులు ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు వేదపారాయణ చేశారు. సుప్రభాత సేవ, బాలబోగం, విష్వక్సేన పూజ, వేద పారాయణ, నివేదన, బలిహారణ దివ్య ప్రబంధన కార్యక్రమాలను వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. స్వామివారిని ఆభరణాలతో అలంకరించి మిరమిట్లు గొలిపే బాణాసంచా కాల్పుల నడుమ గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం పవళింపు సేవ చేశారు. అనంతరం పవళింపు సేవ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు మాట్లాడుతూ బుధవారం తెప్పోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.



విజేతలకు కప్ అందిస్తున్న కర్రి భామిరెడ్డి, ద్వారంపూడి వీరభద్రారెడ్డి తదితరులు

90 ప్లస్ బ్యాడ్మింటన్ టోర్నీ విన్నర్స్ రామకృష్ణ, జగన్

నాగమల్లితోట జంక్షన్: కాకినాడ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా 90 ప్లస్ మాస్టర్స్ ఇన్విటేషన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విన్నర్స్‌గా కాకినాడకు చెందిన రామకృష్ణ, తునికి చెందిన జగన్ నిలిచారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో జరిగిన 90ప్లస్ బ్యాడ్మింటన్ టోర్నీలో 30 జట్లు పాల్గొన్నాయి. పోటీలలోని విజేతలకు బ్యాడ్మింటన్ సంఘ కాకినాడ అధ్యక్షుడు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, మాజీ అధ్యక్షుడు చుండ్రుగోవింద రాజు, బ్యాడ్మింటన్ సంఘ నాయకులు కర్రిభామి రెడ్డి, వర్మ, శ్రీనివాసులురెడ్డి బహుమతులు అందజేశారు. ఈ టోర్నీలో రన్నర్స్‌గా గణేష్–రంగా జట్టు, తృతీయస్థానంలో సాయి–రాజ్‌కిరణ్, రమణ–సునీల్ జట్లు నిలిచాయి.

రత్నగిరి రోజువారీ పంచాంగం రూపకల్పన



అధికారులు విడుదల చేసిన పంచాంగం

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాకినాడ జిల్లా అన్నవరంలోని శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ముందు రోజు వారం, తిథి, నక్షత్రం, అమృతకాలం, దుర్ముహూర్తాలతో కూడిన రోజువారీ పంచాంగం రూపొందించారు. ఈ పంచాంగాన్ని ప్రతీ రోజు సాయంత్రం ఆరు గంటలకు దేవస్థానం అధికారిక గ్రూప్‌తో బాటు, మీడియా గ్రూప్, ఫేస్‌బుక్‌లో పోస్టు చేస్తున్నారు. ఇందులో ఆరోజు స్వామివారికి వచ్చిన ఆదాయం, వ్యయం, ముందు రోజు జరిగే ఉత్సవాల వివరాలు కూడా పొందుపరుస్తున్నారు. ఇది భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మంగళవారం సాయంత్రం విడుదల చేసిన పంచాంగంలో దేవస్థానానికి ఈరోజు రూ.11,23,060 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీరామనవమి నవరాత్ర ఉత్సవాలలో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీసీతారాముల వనవిహారోత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఉత్తమ ప్రదర్శనగా కొత్త పరిమళం



రెండు నిశ్శబ్దాల మధ్య నాటికలో సన్నివేశం



ఉత్తమ ప్రదర్శన కొత్త పరిమళం నాటికకు అవార్డు అందుకుంటున్న కళాకారులు

ముగిసిన రాష్ట్ర స్థాయి నాటిక పోటీలు

ఏలేశ్వరం: మండలంలోని పెద్దనాపల్లి గ్రామంలో రామాలయం నిర్మించి వందేళ్లు కావడంతో పాటు శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల నాటికల పోటీలు సోమవారం రాత్రి ముగిసాయి. కళాపరిషత్ అధ్యక్షుడు, ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) ఆధ్వర్యంలో ఐదురోజులపాటు ఆసక్తికరంగా పోటీలు నిర్వహించారు. పోటీల్లో కొత్త పరిమళం నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. బోరిలంక వారి శర్వాణి గ్రామీణ గిరిజన సాంస్కృతిక సేవాసంఘం ఆధ్వర్యంలో కొత్త పరిమళం నాటిక ప్రదర్శించారు. దీనికి బీఎంఎస్ పట్నాయక్ దర్శకత్వం వహించగా కేకేఎల్‌స్వామి రచన అందించారు. ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా రెండు నిశ్శబ్దాల మధ్య, ఉత్తమ తృతీయ ప్రదర్శనగా అందిన ఆకాశం నగదు పురస్కారాలు అందుకున్నాయి. ఉత్తమనటుడిగా ఎస్‌ఎం బాషా(అందిన ఆకాశం), ఉత్తమ నటిగా టి.లక్ష్మి (రెండు నిశ్శబ్దాల మధ్య), ఉత్తమ దర్శకుడిగా ఎస్.రవీంద్రరెడ్డి(రెండు నిశ్శబ్దాల మధ్య) ఎంపికయ్యారు. చివరిరోజు గుంటూరు వారి అభినయ ఆర్ట్స్ రెండు నిశ్శబ్దాల మధ్య నాటిక ప్రదర్శించగా శిష్టాల చంద్రశేఖర్ రచన అందించారు. విజయవాడ వారి మైత్రి కళానిలయం వారు ఇతిహాసం నాటిక ప్రదర్శించారు. దీనికి దర్శకత్వం టీవీ పురుషోత్తమ్ వహించగా రావు కృష్ణారావు రచన అందించారు. ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మేకల హనుమంతరావు, భక్తి చానల్ సలహాదారు అడపా నాగదుర్గారావు, పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ (ప్రభుత్వ ఆధీనంలో నడుపబడుచున్న సంస్థ)
డివిజనల్ ఆఫీస్ : చింతపల్లి డివిజన్ : చింతపల్లి-531111 : అల్లూరి సీతారామరాజు జిల్లా.
జి.ఎస్.వి.సత్యం, డివిజనల్ మేనేజర్, ఫోన్: 08937-238225 (O), మొబైల్: 9490132594
Ref No. Sales/2023-24/10 కలప వేలం నోటీసు Date: 04.04.2023

[illegible]

డిపో	వేలం వేయు ప్రాంతం	వేలం తేదీ	కలప వివరములు సుమారుగా
[illegible]	[illegible]	వేలం తేదీ 18.04.2023 [illegible]	[illegible]
[illegible]	[illegible]	వేలం తేదీ 17.04.2023 [illegible]	[illegible]

[illegible]

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఐదుగురి అరెస్ట్

కొవ్వూరు: రెండు రోజుల నుంచి ఎస్ఈబీ అధికారులు అనధికారిక మద్యం దుకాణాలు (బెల్టుషాపులు) నిర్వహిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ వీటీవీవీ సత్యనారాయణ తెలిపారు. పశివేదల గ్రామంలో భీమడోలు సరోజిని అనే మహిళ వద్ద 18 క్వార్టర్ మద్యం బాటిళ్లను, ఐ.పంగిడిలో మాచవరపు కాశీ అనే వ్యక్తి వద్ద 12, తోగుమ్మిలో కాళ్ల సూరిబాబు వద్ద 17, మద్దూరులో పిల్లి బంగారమ్మ వద్ద 36, చాగల్లులో దపన బోయిన కృష్ణబాబు అనే వ్యక్తి వద్ద 20 క్వార్టర్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

క్రైం కార్నర్..

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

మండపేట: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం సాయంత్రం పట్టణంలోని గొల్లపుంత కాలనీలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కాలనీకి చెందిన బీవీవీ సత్యనారాయణ (37) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం మోటార్ ఆన్‌చేసి బకెట్‌లోకి నీరు పడుతుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు అతనిని వెంటనే పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాజుబాబు, అర్బన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆలీఖాన్‌బాబా, జేసీఎస్ కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

మోటారు సైకిల్ దొంగతనం కేసులో 6 నెలల జైలు

పిఠాపురం: మోటారు సైకిల్ దొంగతనం చేసిన కేసులో ముద్దాయికి ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ మంగళవారం న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పోలీసుల కథనం ప్రకారం 2022వ సంవత్సరం ఆగస్టు 11వ తేదీన పిఠాపురానికి చెందిన ఒక వ్యక్తి తన కుమారుడికి ఒంట్లో బాగోలేక పోవడంతో మోటారు సైకిల్‌పై భార్యతో కలిసి కొడుకుని తీసుకుని పిఠాపురంలోని ఉప్పాడ సెంటర్లో ఉన్న ఒక ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లాడు. మోటారు సైకిల్‌ను ఆస్పత్రి ఎదుట నిలిపి ఆస్పత్రిలోకి వెళ్లాడు. పని పూర్తయ్యాక బయటకు వచ్చి చూడగా తన మోటారు సైకిల్ కనిపించలేదు. దీంతో 19 సెప్టెంబర్ 2022న పిఠాపురం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు మండలం చిన కాపవరానికి చెందిన కుప్పల ఏసు, అలియాస్ రమేష్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చారు. ముద్దాయిపై మోపిన నేరం రుజువు కావడంతో పిఠాపురం జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి ఎం .సుధారాణి ముద్దాయికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

బాలికపై ఇంటర్ విద్యార్థి లైంగిక వేధింపులు

రాజోలు: పదేళ్ల బాలికపై ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న యువకుడు లైంగిక దాడి చేసిన ఘటనపై మంగళవారం కొత్తపేట డీఎస్పీ కె.వి.రమణ చింతలపల్లిలో విచారణ నిర్వహించారు. ఇంట్లో తల్లిదండ్రులు, ఎవరూ లేని సమయంలో వరసకు బాబాయి అయిన ఇంటర్ విద్యార్థి ఐదో తరగతి చదువుతున్న 10 ఏళ్ల బాలికను లైంగిక వేధింపులకు గురి చేశాడు. రాజోలు మండలం చింతలపల్లి గ్రామంలో ఈ దారుణం చోటు చేసుకుంది. లైంగిక దాడి విషయాన్ని ఎవరికైనా చెబితే బాలికను చంపేస్తానని ఇంటర్ విద్యార్థి బెదిరించి పదేపదే లైంగికంగా దాడి చేశాడు. తన కుమార్తెకు జరిగిన ఘాతుకాన్ని తల్లి చిన వెంకటలక్ష్మి తెలుసుకుని స్థానిక పెద్దలకు చెప్పింది. ఈ ఘాతుకానికి పాల్పడిన యువకుడికి బుద్ధి చెప్పాలని వేడుకుంది. అయితే పెద్దలు చేతులెత్తేయడంతో తల్లి చిన వెంకటలక్ష్మి రాజోలు పోలీసులను ఆశ్రయించింది. తల్లి ఫిర్యాదు మేరకు రాజోలు ఎస్సై కృష్ణమాచారి కేసు నమోదు చేయగా కొత్తపేట డీఎస్పీ కె.వి.రమణ చింతలపల్లి గ్రామంలో బాధిత బాలికతో పాటు ఆమె తల్లిదండ్రుల వద్ద నుంచి వివరాలు సేకరించారు. ఈ ఘాతుకాన్ని పాల్పడిన ఇంటర్ విద్యార్థిని అరెస్ట్ చేస్తామన్నారు.

గంజాయి ముఠా అరెస్ట్

మలికిపురం: మండల పరిధిలోని గుడిమెళ్ళంకలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 23 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై హరికోటి శాస్త్రి మంగళవారం చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

చోరీ సొత్తు రికవరీ

రామచంద్రపురం: గత నెల 27వ తేదీన పట్టణంలోని ఉనుపులవారివీధిలో ఒక ఇంట్లో చోరీకి గురైన సొత్తును స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్సై డి.సురేష్‌బాబు మంగళవారం విలేకరులకు తెలిపారు. పట్టణంలోని ఉనుపులవారీ వీధికి చెందిన దాసరి వీరవెంకట సత్యనారాయణ ఈ నెల 27న ఇంటికి తాళం వేసి హాస్పిటల్ పని నిమిత్తం కోలంక గ్రామం వెళ్లగా ఆ రోజు గుర్తు తెలియని వ్యక్తులు ఇంటిలోకి చొరబడి మూడు కాసుల బంగారం రూ.5,500 నగదు దొంగిలించుకుపోయారని ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీఐ వి.దుర్గారావు నేతృత్వంలో దర్యాప్తు చేయగా పట్టణంలోని గుబ్బలవారిపేటకు చెందిన కంచే సూర్యమణికంఠ, ఖండవల్లి కిరణ్‌లుగా గుర్తించి ఇరువురిని మంగళవారం కొత్తూరు జంక్షన్‌లో అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు. వీరి వద్ద నుంచి దొంగిలించిన సొత్తును మొత్తం స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. చోరీ దారులను గుర్తించటంలో కీలక పాత్ర వహించిన ఎస్సై సురేష్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ వీరబాబు, కానిస్టేబుల్స్ జగదీష్, సూరిబాబు, హోం గార్డులు రామకృష్ణ మహేష్‌ను ఎస్పీ సుధీర్‌కుమార్‌రెడ్డి అభినందించారు.

గుట్కా పట్టివేత.. వ్యక్తి అరెస్ట్

యానాం: యానాం పట్టణ పరిధిలో నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్న వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ శేరు నూకరాజు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక దొంతాబత్తులవారి వీధిలోని ఓ గొడౌన్‌లో నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్మకాలు సాగిస్తున్న వంకాయల రామ్మూర్తి అనే వ్యాపారిని పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. అతడిని అరెస్ట్ చేసి రూ.56,400 విలువజేసే 54 కేజీల గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ముమ్మిడివరం: మద్యం తరలిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ గంటా వారి వీధికి చెందిన మానేపల్లి నాగేంద్ర మద్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ ఎస్ఐ సీహెచ్ రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం దాడి చేశారు. నాగేంద్రను అరెస్ట్ చేసి, అతడి నుంచి 180 ఎంఎల్ 80 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం స్వాధీనం

జగ్గంపేట: కాట్రావులపల్లిలో విజిలెన్స్, సివిల్ సప్లయిస్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 45 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా విజిలెన్స్ ఎస్పీ పీవీ రవికుమార్ అందించిన వివరాల ప్రకారం.. కాట్రావులపల్లి వెంగయ్యమ్మపేట డోర్ నంబర్ 12–98లో చిట్టిడి అమ్మన్న అనే తాతాజీ 22.50 క్వింటాళ్ల పీడీఎఫ్ బియ్యం 45 బస్తాలలో అక్రమంగా నిల్వ చేశారు. వాటిని స్వాధీనం చేసుకొని, అతనిపై సివిల్ సప్లయిస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి, పోలీసులకు అప్పగించామని తెలిపారు. వీటి విలువ రూ.95 వేలు ఉంటుందని తెలిపారు. తాతాజీ జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం పరిసర ప్రాంతాల్లో చౌక ధరల బియ్యాన్ని కార్డుదారుల నుంచి రూ.16లకు కొనుగోలు చేసి మోటారుసైకిల్‌పై తెచ్చేవాడు. ఆ బియ్యాన్ని రూ.18 పరిసర ప్రాంతాల్లోని చేపల చెరువులకు విక్రయించేవాడు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ – 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ సిహెచ్.రవి కళాధర్ శర్మ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.9866063252
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

ఇ–వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకుకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ–వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: ఆర్ ఆర్ గార్మెంట్స్ & టెక్స్‌టైల్స్, మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీమతి తిరగబత్తిన రజని, భర్త : శ్రీ టి. అంజనేయులు, పార్ట్‌నర్ : శ్రీమతి కారెం రాజేశ్వరి, భర్త : శ్రీ కె. శివాజీ, ఫ్లాట్ నెం.12&13, 1వ ఫ్లోర్, 100 అడుగుల రోడ్డు, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 520007. నివాసం : శ్రీమతి తిరగబత్తిన రజని, భర్త : శ్రీ టి. అంజనేయులు, ఫ్లాట్ నెం.509, 7వ బ్లాక్, రాయల్ గ్రీన్ సిటీ అపార్ట్‌మెంట్స్, నవత రోడ్ ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, కానూరు, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 520007. శ్రీమతి కారెం రాజేశ్వరి, భర్త : శ్రీ కె. శివాజీ, డోర్ నెం.4–53/1, సోమరాజుపేట, మాగం గ్రామం, అయినవిల్లి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ – 533211.
డిమాండ్ నోటీసు తేది: 19–04–2021 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.17–04–2021 నాటికి రూ.58,16,816/– + వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (తదుపరి జమలు తీసివేయబడును)

హైపోథికేటెడ్ స్టాక్, బుక్ డెట్స్, రిసీవబుల్స్, కన్స్యూమబుల్ స్టోర్స్ మరియు ప్లాంట్ & మెషినరీ యొక్క వివరములు : విజయవాడ, జవహర్ ఆటోనగర్, కనకదుర్గ ఫైనాన్స్ లిమిటెడ్ ఎదురుగా, 1వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.లు 12 & 13లోని ఇ.నెం.54-9-38లో ఉన్న మెసర్స్ ఆర్ ఆర్ గార్మెంట్స్ & టెక్స్‌టైల్స్ వద్ద గల మెషినరీ.
1. "JACK" make (2017) single needle direct drive lock stitch sewing machine complete set model - A4 with accessories - 14 No's, 2. "JACK" make(2017) Flat lock cylinder bed with puller sewing machine complete set JK 7923D-H23 - 5 No's, 3. "JACK" make(2017) Five thread over lock sewing machine complete set model MO 6800 with accessories - 9 No's, 4. "JACK" make(2017) Three needle chain stitch machine complete set model JK 8560 with accessories - 1 No., 5. "JACK" make(2017) Three Needle Feed off Arm Chain Stitch Machine of model JK T9280 - 2 No's , 6. "JACK" make(2017) Front placket machine complete set model T1411 with accessories - 3 No's, 7. "JACK" make(2017) Five Thread Power Saving Over Lock Sewing Machine of Model 805 D - 2 No's, 8. "SIRUBA" make (2017) Arka sewing machine complete set model JK 250 with accessories - 1 No., 9. "TAKING" make (2017) Single Needle Lock Stitch Sewing Machine of model TK 8008 with accessories - 4 No's, 10. "TAKING" make (2017) Single Needle Lock Stitch Sewing Machine of model 6400H with accessories - 1 No., 11. "TAKING" make (2017) Snap Button Attach Machine of model TK 808 complete set - 1 No., 12. "FUCEN" make (2017) Single Needle Sewing Machine of model FS 04 (A4) with accessories - 1 No., 13. "FUCEN" make (2017) High Speed Thread Chain Stitch Button Sewing Machine (Button Attach Machine) of model FC 1377 complete set - 1 No., 14. "SUNSHINE" make (2017) Steam Boiler with Press Cap, 9 Ltrs - 2 No's, 15. Keting roundknife cloth cutting machine model KTD108, 16. "SUNSHINE" make (2017) Vacuum Tables - 2 No's, 17. Executive Tables - 2 No's , 18. Executive cushion revolving chair -1 No., 19. Plastic Table - 1 No., 20. MS Slotted Racks 6'x3'x1' - 3 No's, 21. Iron frame with cushion seat chairs - 3 No's, 22. Iron Box - 2 No's, 23. HP make printer - 1 No., 24. Fabric laying table 16'x4'2.1' - 1 No., 25. Trimming Table 20x4x2.5 feet - 1 No., 26. Wooden Stools - 13 No's , 27. Ironing tables 6'x3'x3' - 2 No's, 28. Installation & Electrification including erection etc.,

రిజర్వు ధర : రూ.25,67,000/– ధరావత్తు : రూ.2,56,700/– బిడ్ పెంపుదల : రూ.10,000/–
ఇ–వేలం తేదీ : 10–05–2023 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:05–04–2023 నుండి 09–05–2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ–వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, జయిండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెసర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi. టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ–వేలం ముగిసేలోపు MSTC నందు ప్రీ–బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ–బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం MSTC బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ–బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
తేది: 05-04-2023, ప్రదేశం: విజయవాడ సం/– అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSION
B.Ed special Education Management &Spot Admission :Eligibility :P.G or degree with 50%marks for OC and 45% marks for BC ,SC ,ST Last Date:12-4-23, Ph : 9440119828, 9491220349, Kakinada. [C-781497]

ONE SITTING
ONE SITTING : 10th, 12th, B.A.,B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., B.Ed., BBA., BCA., MBA., MCA., Nursing, Pharmacy, Dip invet, B.Tech from Recog. University in INDIA (For Discontinued) Exam in April. Cont : 73383 76874 [R-968]

Real Estate

PLOT FOR SALE
కాకినాడ మాధవపట్నం బ్రిడ్జికి 2 1/2 కి.మీ దూరంలో రామేశ్వరం ధర్మరాజుగారి లేఅవుట్‌లో East & West Facing స్థలాలు అమ్మబడును. ✆: 77949 46139 [R-1188132]

TO-LET
రాజమండ్రి జండా పంజా రోడ్డులో KA Rao టైలర్స్ బిల్డింగ్ నందు షాపులు 2BHK పోర్షన్లు–2, గోడౌన్స్ అద్దెకు కలవు. Suit Land Textiles, Cont 9849094199, 8639634996. [C-784751]

Services

బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5768]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

GOLD FINANCE



బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 99 12 72 1888 [B-1193788]

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2340]

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781953]

MARRIAGE BUREAU



ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కమ్మ, కాపు మరియు అన్ని కులముల వారికి (1st or 2nd) వివాహ సంబంధాలు చూడబడును. (Software, Doctor, Abroad Matches also). మంచి Biodata ఉన్నవారు మాత్రమే. సంప్ర : 89776 36485 [V- 10378]

Wanted

విజయవాడ, గుంటూరులోని శ్రీమంతుల ఇండ్లలో పేషంట్స్‌ను చూసుకొనుటకు ఆడ, మగ స్టాఫ్ కావలెను. జీ: 15,000/– 25,000/– ఫ్రీ ఫుడ్ + రూమ్. సం॥ 9666442002, 9848941722 [G-795364]

మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి3500/– సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 95736 33520, 90596 33520 [M-1190662]

హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీవసతి + భోజనం. జీతం: 16k - 18k ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640258899 [HA-1164]

ఉద్యోగ అవకాశాలు. ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ సువర్ణ భూమి (వైజాగ్) లో ఆకర్షణీయమైన జీతంతో ఉద్యోగాలు కలవు.Fixed Salary (15000 నుండి 30000 వరకు) + Incentives (No Targets) సంప్ర: 88477 25693, 70966 15143 [P- 1214914]

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795300]

ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజూ రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్. సంప్ర: 9985782069. [A-734363]

ప్రముఖ ఆగ్రో సంస్థ నందు ఇంటివద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు॥ కావలెను. పార్ట్ టైం స్త్రీలకు ప్రత్యేకంగా జీతం 18000/– జెన్యూన్ జాబ్. మొబైల్ ఫ్రీ. 73869 73420 [G-6646]

Wanted Fresh Graduates.Male Below 25 Years Fluent in English For Medical Rep Post. Package : 23000 Per Month. Cont : 79090 41761, 98490 91550. [NA-21919]

మ్యాన్ పవర్ & సెక్యూరిటీ ఫీల్డ్‌లో అనుభవం ఉన్న ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. (ప్రాఫిట్‌లో షేర్ ఇవ్వబడును). Mega Group Man Power & Security (AP & TS). Contact : 70326 10569, 70931 25169. [NA-5476]

Wanted Teachers (CBSE), NEET & JEE Faculty, Sal: 12-15 Lakhs, Exp. Candidates, Send C.V. info@dheeranchinnamalaischool.ac.in, Dheeran Chinnamalai School & Academy, Krishnagiri (Dist),Tamilnadu, 9442882228. [T-1201063]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం.
ఫోన్: 0883-2483010

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.